నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం 18 మార్చి 2026 5 పేజీలు

# ఫిట్ నెస్ లేని బస్సులు

## - విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలు



**సూర్య వేల్పూర్**

ఫిట్నెస్ లేని బస్సులను పాఠశాల విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారాయి. కండిషన్ లేని వాహనాల వల్ల బస్సు ఫ్లోర్ విరిగి పోవడం, బ్రేకులు ఫెయిల్ కావడం వంటి ప్రమాదాలు జరుగుతున్న అప్పటికిని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు అవేమీ పట్టించుకోకుండా యదేచ్చగా ఫిట్నెస్ లేని బస్సులను ఉపయోగిస్తున్నారు. పత్రికల్లో ఎన్నో ఫిట్నెస్ లేని బస్సుల వల్ల ప్రమాదాలు జరిగి విద్యార్థులు మరణాలు జరుగుతున్న విషయాలు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు తెలిసినప్పటికీ ఒకింత చలనం లేకుండా ఉంది. వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్, అమీనాపూర్ ,లక్కోరా, వేల్పూర్, తదితర గ్రామాల నుండి ఆర్మూర్ కు ప్రైవేటు పాఠశాలకు నడిపిస్తున్న బస్సు ఫిట్నెస్ లేకుండా కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారు. వెనక నుండి ఎవరైనా టేకవర్ చేయడానికి వెళితే కనీసం ఇండికేటర్స్ కూడా లేకుండా ఉన్నాయి. అదేవిధంగా అత్యవసర ద్వారానికి తాత్కాలిక తాళ్లతో కట్టివేశారు. ఒకవేళ ఆ తాళ్లు తెగిపోతే గనక పిల్లల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అదే విధంగా లోపల భాగమంతా తుప్పుబట్టి ఉండడంతో విద్యార్థులు భయం భయంగా ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఈ ఫిట్నెస్ లేని బస్సుల ప్రధాన సమస్యలు పాతబడిన బస్సులు విరిగిపోయిన ఫ్లోర్ పనిచేయని బ్రేకులు తాత్కాలిక మరమ్మత్తులతో నడిపించడం పరిపాటిగా మారింది.ఆర్టిఏ నిబంధనల ప్రకారం ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకపోవడం రద్దీగా ఉండే రోడ్లపై వెళుతూ విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించడం జరుగుతుంది. ఆర్టిఏ అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా ముడుపులు తీసుకుంటూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల యాజమాన్యాలు రాజకీయంగా పలుకుబడి ఉపయోగించి ఈ బస్సులను నడపడం అలాగే అధికారులు పట్టుకున్న వెంటనే ఫోన్లు చేయించి పైరవీలు చేయడం పరిపాటిగా మారింది. ఏది ఏమైనా ఆర్టిఏ అధికారులు ఈ ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై దృష్టి సారించి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




# రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేయాలి.

## - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేస్తూ మనుషుల ఆరోగ్యంతో పాటు అధిక దిగుబడిలో సాధించవచ్చు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని మాల్తుమ్మెద రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి రైతు తన ఇంటి అవసరాల కోసం కచ్చితంగా సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహార ధాన్యాలను కూరగాయలను తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ అధిక దిగుబడులను పొందాలని రైతులకు సూచించారు. ఈ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద రైతులకు కిట్లు అందజేశారు. ఈ కిట్లలో క్యాలెండర్, పెన్, టోపీ,జ్యూట్ బ్యాగు సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన సమాచారంతో కూడిన నోట్ బుక్కు రైతులకు అందించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓ ప్రశాంత్ కుమార్, ఆత్మ డైరెక్టర్ తలారి లక్ష్మణ్, రైతులు వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య, రాములు, నర్సింలు, లింగయ్య, మల్లేశం, నర్సింలు, అశోక్ గౌడ్, రాజు, దుర్గయ్య, ప్రకాష్, శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఉగాది, రంజాన్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి.

## - ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఉగాది, రంజాన్ పండుగలను అన్ని వర్గాల ప్రజలు మత సామరస్యంతో శాంతియుతంగా జరుపుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం రెండు మతాల కుల పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన ఉగాది పండగను మండల కేంద్రంలో జరిగే నల్ల పోచమ్మ జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా శాంతియుతంగా జాతర ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. అలాగే ఈనెల 21న రంజాన్ పండుగ సైతం ముస్లిం సోదరులు శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శాంతి సమాజంలో రెండు కుల పెద్దలతో సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ రెండు పండుగల సందర్భంగా మత ఘర్షణలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపేట సర్పంచ్ మన్నే వెంకట్, గోపాల్ పేట్ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, స్థానిక ఎస్ఐ భార్గవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నూతన అప్రోచ్ రోడ్డు

# మంజూరు కొరకు సీఎంకు వినతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కళాభారతి నుండి 60 అడుగుల అప్రోచ్ రోడ్డు, వైద్య కళాశాల విస్తరణ అభివృద్ధి కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల నుండి భూమి కేటాయింపు విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు.కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు డైరీ టెక్నాలజీ 60 ఎకరాల నుండి 7 ఎకరాలు మాత్రమే మంజూరు చేశారు. కానీ గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ గురించి 14 ఎకరాలు అలాగే ఆడిటోరియం ట్రామాకేర్ సెంటర్ స్టాఫ్ క్వార్టర్స్ ముఖ్యంగా 32 పోస్ట్ గ్రాడ్యుయేట్ పీజీ సీట్ల మంజూరు ప్రతిపాదన సంస్థ యొక్క భవిష్యత్తు విస్తరణ దృష్ట్యా అనేక ముఖ్యమైన సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందనీ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్, సీనియర్ రెసిడెంట్ లకు వసతి సౌకర్యం, డి ఆర్ పి / పీజీ విద్యార్థులకు వసతి, పోస్ట్ గ్రాడ్యు యేట్ విద్యార్థుల హాస్టళ్లు వసతి, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల వసతి , ఆట స్థలం మరియు ఇతర విద్యా మౌలిక సదుపాయాలు కల్పిం చాల్సిన అవసరం ఉందని మెడికల్ కాలేజ్ భవిష్యత్తులో విస్తరణ పోస్ట్ గ్రాడ్యుయేట్లు తయారు కావడానికి భవన నిర్మాణలకు 12 ఎకరాలు మొత్తం 33 ఎకరాలు అవసరం కానీ ఉన్నది 7 ఎకరాలు మాత్రమే మిగతా 26 ఎకరాలు కామారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉన్నటువంటి 140 ఎకరాల నుండి భూమిని కేటాయించాలని , అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమి జాతీయ వైద్య కమిషన్ ఎన్ఎంసిసూచించిన మౌలిక సదుపాయాల అవసరాలను



తీర్చుడానికి పూర్తిగా సరిపోదని పైన పేర్కొన్న వాటితో పాటు, జిల్లా పరిసర ప్రాంతాలలో పెరుగుతున్న వైద్య అవసరాలను తీర్చుడానికి ప్రధాన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అభివృద్ధి కోసం కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు భూమి అవసరం ఉందని అన్నారు.అంతే కాకుండా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణానికి ప్రస్తుతం సరైన అప్రోచ్ రోడ్డు లేదని, ప్రస్తుతం ఉన్న రోడ్డు కేవలం 20 అడుగులు మాత్రమే ఉంది అదికూడా చుట్టూ తిరిగి దేవునిపల్లి మీదుగా 3 కిలోమీటర్ల వెళ్ళాలి కాబట్టి, ప్రభుత్వం దయచేసి డిగ్రీ కళాశాల ప్రాంగణ రహదారి నుండి కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలకు 60 అడుగుల వెడల్పు గల అప్రోచ్ రోడ్డును మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారికి విన్నవించినట్టు తెలిపారు.

కామారెడ్డి జిల్లా ప్రజలకు వైద్య విద్యను అందుబాటులోని తెచ్చి బలోపేతం చేయడం, ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడం, అధునాతన వైద్య సౌకర్యాలను మెరుగుపరచడంలో ఎంతగానో సహాయ పడుతుందనీ వారికి వివరించడం జరిగిందని ముఖ్య మంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా ఆదే శాలు జారీ చేస్తానని చెప్పారని అన్నారు.కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డితో పాటు ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి కూడా ఉన్నారు.

సూర్య



# కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నూతన విత్తన చట్టం, విద్యుత్ చట్టం, జీ రామ్ జీ చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతు సదస్సు

**- AIKMS రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటేశ్వర్ రావు**

**సూర్య ఇందూర్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన విద్యుత్ బిల్లు చట్టం, నూతన విత్తన చట్టం, రైతు కూలీలకు ఉపాధి పనుల నుండి దూరం చేసే జీ రామ్ జీ చట్టాలను ఉపసంహరించుకోవలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం AIKMS జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తేదీ 17-03-2026న జిల్లా కేంద్రంలోని NR భవన్ లొ రైతు సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా AIKMS రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు గారు ముఖ్యఅతిథిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మరియు CPI మీా న్యూడేమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య గార్లు అతిథులుగా హాజరై వారు మాట్లాడుతు మన భారతదేశం భారతదేశంలో రైతులు వారికి నష్టాలు కలిగిన దేశంలో ఉన్న ప్రజలందరికీ అన్నం పెట్టాలని ఆలోచనతో రైతులు ఈరోజు వ్యవసాయం చేస్తున్నారు. అలాంటి రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా ఈ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు తీవ్ర ఇబ్బందులు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దిక్కుమాది రైతు ప్రభుత్వం అంటూ రైతుల యొక్క



చేతులు విరిచేలా చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందుల గురిచేస్తుందని వారన్నారు. అంతేకాకుండా విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చి రేపు భవిష్యత్తులో రైతులు వాడే ప్రతి యూనిట్కు డబ్బులు వసూలు చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉందని వారన్నారు. విద్యుత్ మిరాయిలను బిగించినట్లయితే రేపు రేపు వ్యవసాయం అనేది చేయడానికి ఎవరు ముందుకు రారని వారన్నారు.ఆత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం రైతు కూలీల కోసం ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఆలోచనతో తీసుకువచ్చింది. నిర్వీర్యం చేస్తూ మోడీ ప్రభుత్వం దాని స్థానంలో వికసిద్భారత్ జిరాంజి చట్టాన్ని తీసుకువచ్చింది ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం మరో శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దీనివల్ల రేపు రేపు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ జిరాంజి చట్టాన్ని తీసుకువచ్చిందని వారన్నారు. రాష్ట్రంలో ఎన్సీఎస్ఎఫ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి వాటికి తెరిపించాలని రైతులు అనేకసార్లు కార్యక్రమాలు చేయాలని జరిగింది ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపైన ఒక కమిటీ వేసి ఈ ఫ్యాక్టరీలను సందర్శించి ఒక నివేదికను కూడా కమిటీ ఇవ్వడం జరిగింది అయినా ఇప్పటికైనా ఫ్యాక్టరీలు తెరిపించకపోవడం చాలా బాధాకరం అని వారన్నారు. రైతులు రైతు కూలీలు ప్రతి ఒక్కరం కూడా ఐక్యంగా ఉండి మనం వీటన్ని ంటిని కూడా సాధించుకోవడానికి ముఖ్యంగా ఉద్యమించాలని అప్పుడే మనం వీటిని కాపాడు కొని భావితరాలకు అందిస్తామని వారన్నారు. ఈ రైతు సదస్సుకు అధ్యక్షులుగా AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అధ్యక్షత వహించారు ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, L పర్వయ్య, A చిన్నయ్య, K గోపాల్, విట్టల్, A ఎరన్న, దేవ స్వామి, గంగారాం,తిరుపతి సంజీవ్ తో పాటు 150 మంది రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలి

**సూర్య రెంజల్**



పశువులకు రైతులు గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలని సర్పంచ్ తిరుపతి లలిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు ఉచితంగా గాలికుంటు టీకాలను వేస్తున్నట్లు వైద్యాధికారి విట్టల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలోని రైతులు పశువులకు ముందు జాగ్రత్తగా గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలని,మూగజీవాలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి గాలికుంటూ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలం మానస రెడ్డి, పశు వైద్యాధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## పంటలలో రక్షణ చర్యలపై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పపూర్ గ్రామ రైతువేదికలో మంగళవారం నాగి రెడ్డిపేట్ మండలంలోని మాలతుమ్మెద శాస్త్రవేత్తలు అనిల్ రెడ్డి, రేవంత్ లు హాజరై వివిధ పంట లలో సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహనా కల్పిం చారు. రైతులు ఎక్కువగా రసాయన ఎరువులను వాడవద్దని, పంటలను మార్పిడి చేయాలని, రైతులకు అధిక దిగుబడి రావాలంటే సేంద్రియ ఎరువులను వాడా లని, పంటలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రజిత, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఉగాది రోజు బోర్గం లో కుస్తీ పోటీలు

**సూర్య రెంజల్**

మండలంలోని బోర్గం లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజున కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు.ప్రతి సంవత్సరం ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ఆనవాయితీ, సంప్రదాయాల మేరకు మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్లయోధులకు నగదును అందజేయడం జరుగుతుందని, కుస్తీ పోటీలకు మహారాష్ట్ర, నిజామాబాద్ జిల్లాలోని మల్ల యోధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నీలా పాఠశాలలో అలరించిన బాల కవి సమ్మేళనం

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత బాల కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఎంతో అద్భుతంగా అలరించాయి. మంగళవారం వర్షాలు విద్యార్థుల చేత బాల కవి సమ్మేళన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొని వారు రాసిన కవితలను వినిపించారు.ప్రకృతి, దేశభక్తి, అమ్మ ప్రేమ, పర్యావరణ పరిరక్షణ మరియు చదువు ప్రాముఖ్యత వంటి అంశాలపై విద్యార్థులు తమ కవితా ప్రసంగాలతో సభికులను మంత్రముగ్ధులను చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి శ్రీమన్నారాయణ గారు బాల కవులను ఉద్దేశించి కవిత్వం ఎలా ఉండాలి అనే అంశంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సమాజంలో కవులు రచయితలు కళాకారుల పాత్ర ఎంతో గణనీయమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్యాతం యోగేష్, విశిష్ట అతిథి శంకర్, తెలుగు పండితు ఉపాధ్యాయులు కందకుర్తి ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు, కవులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లి బీజేపీ అధ్యక్షునిగా రాజేందర్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అయ్యవారిపల్లి బీజేపీ నూతన గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ గ్రామ అధ్యక్షునిగా పార్టీ సీనియర్ నాయకుడు భూమోళ్ళ రాజేందర్,కార్యదర్శిగా వీరాయోళ్ల ఆంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామస్తులు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శులు అత్తెలి తిరుమలేష్,రంజిత్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని గ్రామాల రైతులు కొత్తగా భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు తెలియజేశారు. 28 .2. 2026 వరకు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఇట్టి పథకాన్ని అర్హులని తెలిపారు. యాసంగి 2025 2026 సీజన్ గాను రైతు భరోసా పథకానికి కొత్తగా పట్టా పాస్బుక్ వచ్చినవాళ్లు ఇదివరకు రైతు భరోసా దరఖాస్తు చేసుకొని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు భరోసా గతంలో చేసుకున్న వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతు భరోసా పథకానికి దరఖాస్తు ఫారం పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్లో సంబంధిత ఏఈఓ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు చివరి తేదీ 25.3.2026 వరకు ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య వేల్పూర్**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నది అని ఆ గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని వేల్పూర్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వేల్పూర్ తహసిల్దార్ అనిరుద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. మొక్క జొన్న ,జొన్నలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రెండు లక్షల రుణమాఫీ, తులం బంగారం, వికలాంగుల ఆరువేల పింఛన్, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, రైతు భరోసా, యూరియా కొరత లేకుండా చూడాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు వేల్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు బేల్దారి నవీన్ అన్నారు. పైన తెలిపిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహన్ ,జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లాబిశెట్టి భానుచందర్, పెద్దోళ్ల నాగేష్, రాజారెడ్డి, జిల్లా ప్రవీణ్, అడ్వాల శ్రీనివాస్ ,లింగన్న ,కృష్ణారెడ్డి, పెద్దన్న, సతీష్, నర్సింగ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా అలాగే పంచాయతీలో పనిచేసే కారోబార్ కు పంచాయతీ పాలకవర్గం సన్మాన కార్యక్ర మాలు నిర్వహించింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతూ రోడ్లను శుభ్రం చేస్తున్నందున వారి కృషిని గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సాయిలు ఉపసర్పంచ్ రాజేశ్వర్ వార్డు సభ్యులు బుట్టి మధు పంచాయతీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

## మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని సర్పంచ్ తిరుపతి లలిత హన్మ శీడ్లు చేపట్టారు. మంగళవారం శివాలయం నుండి బైపాస్ గా ఇండియన్ గ్యాస్ వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. సి ఆర్ ఆర్ ద్వారా 39 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో, మెటల్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, నాణ్యత లోపం లేకుండా పనులను చేపట్టాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలం మానస రాకేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మే శీను, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకట్, నాయకులు అనిల్, రైతులు నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# జనాభా గనన ఆధారంగా ప్రభుత్వ ప్రణాళికల రూపొందించబడతాయి

**- అదనపు కలెక్టర్ మధుమోహన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళిక లు రూపొందించబడతాయని అదనపు కలెక్టర్ మధుమోహన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారు లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్ర మం ముగింపు సమావేశంలో అధికారు లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయనమా ట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతు ందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు. ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగం తో



గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచను న్నట్లు తెలిపారు. గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతుల పై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని, అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.

ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందు గానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జవీమీా పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ లో సీఈఓ చందర్, ఝాూశీ రఘునందన్, ఽజూశీ మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## ఇసుక తరలింపుతో రైతులకు భారీ నష్టం
# నిలిపివేయాలని తహసిల్దార్ వినతి పత్రం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ లోని పెద్ద వాగు నుండి ప్రభుత్వం ద్వారా అనుమతి తీసు కొని ఇసుకను తరలించే ప్రక్రియ ను నిలిపివేయాలని వేల్పూర్ మండల రైతులు తాహసిల్దార్ అనిరుద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ఇసుక తరలింపు ద్వారా పంటలకు ఇబ్బంది తోపాటు భూగర్భ జలాలు అడుగంటి పోతా యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి రైతుల కోసం పట్టించుకుని ఈ ఇసుక తరలింపు ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. దాదాపు 200 మంది రైతులు తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ యొక్క గోడును వెల్లబోసు కున్నారు. ఈ తరలింపు ప్రక్రియ కొనసాగిన ట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రైతులకు మద్దతుగా పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.

# సీజ్ చేసిన ఇసుక వేలం పాట

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండలం గాండ్లపేట పెద్దవా గులో సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట నిర్వహించామని మండ ల తాహసిల్దార్ కృష్ణ తెలిపారు. ఈ నెల పదవ తేదీన గ్రామంలో తనిఖీలు నిర్వహించి 70 కుప్పల ఇసుకను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి ఇసుక కు తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వేలంపాట నిర్వహించామన్నారు. ఈ వేలం పాటలో ముగ్గురు పాల్గొనగా మోర్తాడ్ కు చెందిన పల్లపు రాజే శ్వర్ అనే వ్యక్తి అత్యధికంగా 1 లక్ష 49 వేల 302 రూపాయలకు వేలం పాట పాడి ఇసుకను దక్కించుకున్నట్లు తెలిపారు. ఇట్టి మొత్తాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఇసుక సొసైటీ కార్యాలయానికి జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాము, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ఏర్పడ్డ గుంత మూసివేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ ఎక్స్ రోడ్ నుండి మండల కేంద్రానికి వెళ్లే దారిలో రైల్వే బ్రిడ్జి పై భారీ గుంత ఏర్పడింది. దీనివ లన ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతుండేవి. దీన్ని గమనించిన దుర్గా ఆటో యూనియన్ నాయకులు ఈ గుంతను పూడ్చివేశారు. రాకపోకలకు ప్రస్తుతం సుమ ఖంగా ఉందని అధికారులు స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. గుంతను పూడ్చిన దుర్గ ఆటో యూనియన్ వారిని పలువురు అభినందించారు.

# ఈ నెల 18న పోలీసుశాఖ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిం దూ ముస్లిం సోదరులకు పోలీసు వారి విన్నపం ఏమనగా రానున్న రంజాన్, ఉగాది పండగల సందర్భంగా రేపు అనగా తేదీ 18.3.2026 రోజున సాయంత్రం ఐదు గంటలకు కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ముస్లిం సోదరులకు కామారెడ్డి పోలీసు వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది, అదేవిధంగా తేదీ 19.3.2026 రోజున ఉదయం 10 గంటలకు కామారెడ్డి పోలీస్ స్టేషన్లో హిందూ సోదరులకు ఉగాది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, దీనికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి హాజరవుతున్నారు, కావున ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు మరియు ఉగాది సంబరాల కొరకు హిందూ సోదరులు అందరూ హాజరై కార్యక్ర మాలను హాజరు చేయవలసిందిగా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నరహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్**

**సూర్య,లింగంపేట్**



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంఘాలకు నూతన భవనాలు మంజూరు చేసి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అన్నారు. మంగళవారం మహిళా సంఘ సభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుల చిత్ర పాటలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లింగంపేట్ గ్రామ సంఘానికి నూతన భవనం మంజూరు చేయడతో మహిళా సంఘాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌడ రవి,ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, ఏపిఎం వినోద్,పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్,గ్రామ సంఘం సభ్యులు, మండల కోశాధికారి భాగ్యలక్ష్మి,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,గుండా బాల్ కిషన్,రాజు,సుప్పాల నరేష్, శంకర్, నవీద్,కాంగ్రెస్ నాయకులుభైరయ్య,అర్షద్,ఖాసీం,ఏదుల్ గ్రామ సంఘం అధ్యక్షులు సావిత్రి, మంజుల,దుర్గా,శ్రీలత,ఐకెపి సిసిలు గంగరాజం, శ్రావణ్,వివోఏలు సవిత,కవిత,మమత,అశోక్,గ్రామ సంఘం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కబడ్డీ డ్రెస్ కోడ్ వితరణ

**- 8 వేల విలువైన కబడ్డీ డ్రెస్లను వితరణ చేసిన బిజెపి నాయకురాలు**
**- కొండ మీరా తాయి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల్లో, చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాల పెదగా లని భారతీయ జనతా పార్టీ మహిళా నాయకు రాలు కొండ మీరా తాయి అన్నారు. బుధవారం మండ లంలోని జప్తి జానకంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఉచితంగా 8 వేల రూపాయల విలువైన కబడ్డీ డ్రెస్సెస్సులను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తూ తమ గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని సూచించారు. కార్యక్రమంలో జప్తి జానకంపల్లి స్పోర్ట్స్ క్రీడాకారులు, మాజీ ఎంపిటిసి దేవి సింగ్, ఉప సర్పంచ్ బాలరాజ్, జోడు సాయిలు, వార్డు మెంబర్స్ శివయ్య, బాబు, సాయిలు, బాలయ్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉగాది సందర్భంగా పీస్ కమిటీ సమావేశం

**- శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



ఉగాది పండుగ నేపథ్యంలో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావే శం నిర్వహించారు. సీఐ నరహరి, ఎస్సైలు, మత పెద్దలు, ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు. పండుగను శాంతియుతంగా, సౌహార్ద వాతావరణంలో జరుపుకోవాలని ఏఎస్పీ సూచి ంచారు. ట్రాఫిక్, భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. వారాంతపు మార్కెట్‌లో ఎడ్ల బండ్ల కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించాలని, యెడ్లకు మత్తు పదార్థాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. అనంతరం మార్కెట్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

# వడ్డీ ముఠా సభ్యుల అరెస్ట్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**




రుణాలు ఇప్పిస్తామని ముందస్తు గానే వడ్డీ వసూలు చేస్తున్న వీక్లీ ఫైనాన్స్ ముఠా సభ్యుల్లో ఇద్దరిని కామారెడ్డి పోలీసులు పట్టుకు న్నారు. రుణాలు ఇప్పిస్తామని ముం దస్తుగానే వడ్డీ వసూలు చేస్తున్న వీక్లీ ఫైనాన్స్ ముఠా సభ్యుల్లో ఇద్దరిని కామారెడ్డి పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకు న్నారు. ఈ మేరకు మంగళవారం వారు వివరాలు వెల్లడించారు. అవసరాలను ఆసరా గా తీసుకుని. సాధారణ ప్రజలు, రైతులు, ఆటో డ్రైవర్ల అవసరాలను ఆసరాగా చేసుకుని ఫైనాన్స్ ఇప్పిస్తామని నమ్మబలికి వడ్డీ వసూలు చేస్తు న్నారన్న సమాచారంతో పోలీసులు కొత్త బస్టాండ్ వద్ద మాటు వేశారు. ఈ సందర్భంగా ముఠాలో ఇద్దరు వడ్డీ వసూళ్ల రాయుళ్లు రాగానే రెడ్ హ్యాండెడ్?గా పట్టుకుని స్టేషన్‌కు తరలిం చారు. పోలీసులకు పట్టుబడిన వ్యక్తులు సత్తి సాయిరాం, రాజులుగా గుర్తించి.. వారి వద్ద నుంచి వందలాది ప్రామిసరీ నోట్స్, ఖాళీ చెక్కులు, వేలిముద్రలు తీసుకున్న పత్రాలు, బంగారం, నంబర్ ప్లేట్ లేని వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాళ్లు కామారెడ్డితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెస్ట్ గోదావరి, రాజమండ్రి లాంటి ప్రాంతాల్లో సైతం ఇలాంటి వ్యాపారం చేస్తున్నట్లుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి రిమాండ్?కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిన్నంటిన ఫిషరీస్ విద్యార్థుల సందడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఫిషరీస్ విభాగం విద్యార్థులు కళాశాల ఆడిటోరియంలో 'ఫ్రెషర్స్ కం ఫేర్వెల్' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతనంగా చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, కోర్సు పూర్తి చేసుకున్న ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ సాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమలోని సృజనాత్మకతను వెలికితీయాలి. ఫిషరీస్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. జూనియర్లు, సీనియర్లు ఒకరికొకరు సహకరించుకుంటూ కళాశాల గౌరవాన్ని నిలబెట్టాలి. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య మాట్లాడుతూ. కళాశాల జీవితం అనేది ఒక మధురమైన జ్ఞాపకం. సీనియర్ విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న విజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి ఉపయోగించాలి. ప్రథమ సంవత్సర విద్యార్థులు తమ సీనియర్ల అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. భవిష్యత్తులో మీరు ఎంచుకున్న రంగాల్లో స్థిరపడి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక నృత్యాలు సభికులను అలరించాయి. మిన్నంటిన కేరింతల మధ్య విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఫైనల్ ఇయర్ విద్యా ర్థులు గడచిన మూడు సంవత్సరాల కాలంలో తమకు ఎదురైన తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జూనియర్ విద్యార్థులు తమ సీనియర్లకు జ్ఞాపికలను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి విశ్వప్రసాద్ ఫిషరీస్ విభాగం ఆచార్యులు డాక్టర్ దినకర్ చిన్న, తిరుమల మల్హారు, అధ్యాపకులు మానస,మానస అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా రీజనల్ మేనేజర్ రాందాస్ నామినీ కి చెక్కు అందజేత

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలో శివదర్శిని గ్రామ సంఘం పరిధిలోని మక్కా మదీనా సంఘ సభ్యురాలు రిహానా బేగం కూరగాయల వ్యాపార నిమిత్తం 75 వేల రూపాయలు స్త్రీనిధి ద్వారా లోన్ తీసుకుని క్రమం తప్పకుండా వాయిదా లు చెల్లించింది. ఆమె గుండెపోటుతో మరణించడం వల్ల స్త్రీనిధి లోన్ సురక్ష బీమా ఆమె తరుపున ప్రభుత్వం చెల్లించడం వల్ల ఆమె కట్టిన లోన్ డబ్బులు నామిమికి 39987 రూపాయలు నామిని అయిన కొడుకు షేక్ ఇస్మాయి కు శ్రీనిధి జిల్లా రీజినల్ మేనేజర్ చెక్కు రూపంలో అందజేశారు. అనంతరం స్త్రీ నిధి జిల్లా రీజనల్ మేనేజర్ రాందాస్ మాట్లాడుతూ మహిళలు స్త్రీనిధి నిధులు వినియోగించుకొని జీవనోపాధికార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలియజేయడం జరిగింది వేల్పూరు మండలం 110% స్త్రీనిధి నిధులు పంపిణీ చేయడం పై సిబ్బందిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు మహిళా సంఘాల సభ్యులు స్త్రీని ది రుణాలు సక్రమంగా వినియోగించుకొని ప్రతి నెల వాయిదా ప్రకారం క్రమం తప్పకుండా చెల్లించాలని ఇట్టి చెల్లింపులకు డిజిటల్ ట్రాన్సాక్షన్ ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి వెన్న మురళి శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లు రేణుక సరస్వతి గ్రామ సంఘం అధ్యక్షురాలు ఇందిరపు చాందిని వివో ఏ లు అన్నపూర్ణ లావణ్య మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ల టై, బెల్టు మరియు బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సమానత్వ భావన పెంపొందించేందుకు యూనిఫామ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల, ప్రజా ప్రతినిధుల సహకారం చాలా అవసరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడంతో విద్యార్థుల యొక్క సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయన్నారు . తమ పిల్లలకు యూనిఫామ్ యూనిఫామ్స్ , టై బెల్టు బూట్లు అందజేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల నాగాపూర్ లో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా ప్రి-ప్రైమరీ విద్యార్థులకు యూనిఫామ్, టై, బెల్ట్, షూస్ వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాస రవికుమార్ , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దొండి కృష్ణవేణి, గ్రామ సర్పంచ్ శ్రీమతి పోలేపల్లి హేమలత లక్ష్మి నారాయణ , ఉప సర్పంచ్ ఎంబరి నర్సయ్య , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆరెపల్లి లక్ష్మి , పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు కస్ప గంగనర్సయ్య , గ్రామ అభివృద్ధి కమిటీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కరపత్రాలను ఆవిష్కరించిన జిజిహెచ్ ఆసుపత్రి సూపరిండెంట్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



"సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కరపత్రాన్ని" ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పి వెంకటేశ్వర్లు, కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం...... ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో సహ చట్టం - 2005 పూర్తిస్థాయి పూర్తిస్థాయిలో అమలు... ఆర్ ఎం ఓ`యాదగిరి...మంగళవారం కామారెడ్డి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచార హక్కు చట్టం - 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పి. వెంకటేశ్వర్లు సమాచార హక్కు చట్టం - 2005 అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు అందుబాటులో ఉంటాయి, వాటిపైన ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి,మరియు అఫిలేట్ అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయి, కావున ప్రజలు వారికి కావలసిన సమాచారాన్ని సంబంధిత ఆసపత్రులలో దరఖాస్తు చేసుకొని 30 రోజులలో సమాచారం పొందవచ్చునని తెలియజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం 2005 అమలు విషయమై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగ్రత్తశీ చేస్తున్న పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం మరియు ప్రతినిధులను అభినందించారు, అలాగే అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ యాదగిరి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి యు భాగ్యలక్ష్మి,జిల్లా ప్రతినిధులు బట్టు శ్రీనివాస్, ఎం సుధాకర్, రామచందర్, ఎం.వి భాస్కర్, సల్లకృష్ణ, అన్వర్ గోరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తరపున మైనార్టీలకు ఇఫ్తార్ విందు

**సూర్య రెంజల్**



మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహసిల్దార్ శ్రవణ్ కుమార్, తెలిపారు. మంగళవారం రెంజల్ మండలంలోని సాటపూర్ లోని సామియా గార్డెన్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ సమక్షంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులు ఉపవాస దీక్షలను కొనసాగిస్తూ, ఉపవాస దీక్షను విరమించే సమయంలో వివిధ రకాల పండ్లతో దీక్షలను విరమిస్తారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, సర్పంచులు ధనుంజయ్, లక్ష్మణ్, తెలంగాణ శంకర్, గీయాసోద్దిన్ జుబేర్, ఉప సర్పంచ్ అఫ్రోజ్,కుద్దూస్, నాగేష్, మాజీ మండల అధ్యక్షుడు గుజ్జల సాయ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎమ్ ఎల్ రాజు, సురేందర్ గౌడ్, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, యూత్ మండల అధ్యక్షుడు కిరణ్, మాజీ సర్పంచులు జావిద్, కాంగ్రెస్ మండల నాయకులు సాయిబాబా గౌడ్, సిహెచ్ రాములు, హాజీ ఖాన్,ఉబేద్ ఆలీ, వెంకట్,వేణు, ఫుర్కన్, వహీద్, సాయిలు, మైనార్టీ సోదరులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమా మసీద్‌లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కమిటీ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాదుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీ జాన్ రెడ్డి , బాల్కొండ ఎస్సై శైలంధర్, మైనారిటీ ప్రెసిడెంట్ మజారుద్దీన్ , వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ రియాజుద్దీన్ , సెక్రెటరీ ఎండి అక్బర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యాండ్లూమ్ ఎక్స్పో-2026"ను విజయవంతం చేయాలి..

**- పద్మశాలి ఉగాది పురస్కారాలుపోస్టర్ ఆవిష్కరణ..**

**- తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్...**

**సూర్య ఇందూరు**



తెలంగాణ చేనేత ఐక్య వేదిక, పద్మశాలి వ్యాపార్ నెట్ వర్క్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ,సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ "హ్యాండ్లూమ్ ఎక్స్పో-2026"ను విజయవంతం చేయాలనీ కోరుతూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ సమావేశం ద్వారా తెలియజేశారు. ఈ నెల 21 మరియు 22 తేదీలలో హైదరాబాద్ లో పెద్ద ఎత్తున జరుపుతున్న"హ్యాండ్లూమ్ ఎక్స్పో-2026"పద్మశాలి ఉగాది పురస్కారాలు పోస్టర్ ను నాయకుల సమక్షం లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బైస సంగీత,నిజామాబాద్ జిల్లా పద్మశాలి వసతి గృహ సంస్థ అధ్యక్షులు దీగొండ యాదగిరి,జిల్లా పద్మశాలి సంఘం కార్య అధ్యక్షులు పులగం హన్మాండ్లు , జిల్లా చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గోనే లహరి రఘు నియోజక వర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు సునీల్,యజ్ఞేష్ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బింగి ధర్మ వీర్ స్థానిక తర్ప సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.